సాక్షి
అనకాపల్లి
మంగళవారం । 2 । జూలై । 2024



విశేషంగా నిత్యకల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి సోమవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది.



136 అర్జీలు

కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి 136 ఫిర్యాదులు అందాయి. 8లో



నేడు స్వర్ణ పుష్పార్చన

విశాఖ: కనకమహాలక్ష్మి అమ్మవారికి స్వర్ణ పుష్పాలతో మంగళవారం అష్టదళ పద్మారాధన నిర్వహించనున్నారు.

న్యూస్‌రీల్

శ్రీవారి ఆర్జిత సేవలు ప్రారంభం



సేవల్లో పాల్గొన్న భక్తులు

కొమ్మాది (విశాఖ): రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నుంచి శ్రీవారి సేవలకు భక్తులు పాల్గొనేందుకు అవకాశం కల్పించినట్లు దేవస్థానం ఏఈవో జగన్మోహనాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు టికెట్లు ప్రారంభించారు. ఈ ఆర్జిత సేవల్లో సుప్రభాత సేవ, పుష్పాలంకరణ సేవ, తోమాల సేవ, సహస్ర నామార్చ, అర్చన, ప్రతి శుక్రవారం శ్రీవారి అభిషేకం, ఏకాంత సేవ, వేదాశీర్వచనం సేవలకు టికెట్లు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

అప్పన్నను దర్శించుకున్న హైదరాబాద్ సీబీఐ జేడీ



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న వీరేష్‌ప్రభు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని హైదరాబాద్ సీబీఐ జాయింట్ డైరెక్టర్ వీరేష్ ప్రభు సోమవారం దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అంతరాలయంలో ఆయన పేరిట అర్చకులు స్వామికి అష్టోత్తరపూజ నిర్వహించారు. వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాన్ని ఏఈవో ఆనంద్‌కుమార్ అందజేశారు.

ఇంటికే పింఛన్



బొండవానిపాలెంలో పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

సబ్బవరం: లబ్ధిదారుల ఇళ్లకే పింఛన్లు అందించనున్నట్టు జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అన్నారు. మండలంలోని గొటివాడ శివారు బొండవానిపాలెంలో సోమవారం చేపట్టిన ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రతి లబ్ధిదారునికి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. మిగిలిన పింఛన్లను మంగళవారం పంపిణీ చేయాలన్నారు. ఆయన వెంట ఈవోఆర్డీ మహేష్, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్, వెలుగు ఏపీఎం సాయి రమేష్ పాల్గొన్నారు.

81 వినతుల స్వీకరణ

దాబాగార్డెన్స్ (విశాఖ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 81 వినతులు అందాయని కమిషనర్ సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్‌తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులు కమిషనర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీకి సంబంధించి 81 ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. వీటిలో జోన్-2 నుంచి 18, జోన్-3 నుంచి 19, జోన్-4 నుంచి 9, జోన్-5 నుంచి 8, జోన్-6 నుంచి 5, జోన్-8 నుంచి 7 ఫిర్యాదులు అందగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి సంబందించి 15 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రజా ఫిర్యాదులు నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

కేజీహెచ్‌లో వైద్యుల దినోత్సవం



కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్‌ను అభినందిస్తున్న వైద్యులు

మహారాణిపేట (విశాఖ): కేజీహెచ్‌లో వైద్యుల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. కేజీహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మేనేజర్ జవహర్, ఇతర ఉద్యోగులు, మినిస్టీరియల్ స్టాఫ్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ దగ్గర ఉన్న కార్యాలయంలో ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ రవిచంద్రను పలువురు ప్రముఖులు సన్మానించారు. శ్రీహరి సంకీర్తన సేవా సంస్థ, అన్నమయ్య సంస్థ, గీతాంజలి సంస్థ సంయుక్తంగా డాక్టర్ రవిచంద్రను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

పింఛన్ వంచన

● ఏవీ ఆ బోసి నవ్వులు!



- అవ్వాతాతలు, దివ్యాంగులకు మళ్లీ కష్టాలు మొదలు
- తొలిరోజున చుక్కలు చూపించిన ప్రభుత్వం
- ఇంటింటికీ ఇస్తామంటూ ప్రగల్భాలు
- గతంలో మాదిరిగానే పింఛను కోసం క్యూలు
- చెప్పిన చోటికి వచ్చి పింఛను తీసుకోవాలంటూ టీడీపీ, జనసేన నేతల హుకుం
- కొన్ని చోట్ల సర్వర్ పనిచెయ్యలేదంటూ కుంటిసాకులు

ఒకటో తేదీ ఉదయాన్నే.. అవ్వా.. తాతా.. అనే పిలుపు వినిపించలేదు.. పండుటాకుల కళ్లల్లో ఆనందాలు కనిపించలేదు.. తెలతెలవారుతుండగానే ఇంటికొచ్చి భరోసా ఇచ్చే మనుషులు లేరు.. ఒకటో తేదీ వచ్చిందన్న సంతోషం ఎవరి మోములోనూ వికసించలేదు.. పింఛన్‌ను కానుకగా అందుకున్న రోజులు పోయాయి.. కాసుల కోసం కాపలా కాసే రోజులు మళ్లీ వచ్చేశాయి.. ఇంటికే పింఛన్ ఇస్తామని ప్రగల్భాలు పలికిన టీడీపీ కూటమి ప్రభుత్వం.. తొలిరోజున లబ్ధిదారులకు చుక్కలు చూపించింది. చెప్పిన చోటికి వస్తేనే పింఛనిస్తామంటూ హుకుం జారీ చేశారు. నయవంచన పాలనకు ప్రత్యక్ష సాక్ష్యంగా మారిన రోజుగా మార్చేశారు. ఐదేళ్లుగా కోడి కూయక ముందే పింఛను వచ్చిన రోజులు పోయి.. పింఛనుకు కత్తెర పడే రోజులు వచ్చేశాయంటూ అవ్వా తాతలు వాపోతున్నారు.



మాడుగుల మండలం కె.జె.పురంలో సర్వర్ పనిచేయక పింఛను కోసం వేచి ఉన్న పింఛనుదారులు



బుచ్చెయ్యపేట మండలం పెదమదీనలో ఆంజనేయస్వామి గుడి వద్ద పింఛన్ల కోసం బారులు తీరిన లబ్ధిదారులు



దేవరాపల్లి మండలం వాలాబు శివారు ఇప్పగరువు, పూలగరువు గ్రామాల కూడలి వద్ద నిరీక్షిస్తున్న పింఛన్‌దారులు

సాక్షి, అనకాపల్లి : అబద్ధాల కోటపై జెండా ఎగరేసిన కూటమి ప్రభుత్వం.. అందరూ ఊహించినట్లుగానే వ్యవహరిస్తోంది. తొలి నెల్లోనే పింఛను వంచన మొదలు పెట్టేసింది. గతంలో పద్నాలుగేళ్లు సీఎంగా వెలగబెట్టిన చంద్రబాబునాయుడు అవ్వాతాతల విషయంలో ఎలా దుర్మార్గంగా వ్యవహరించారో ఇప్పుడూ అదే తీరు కనబరిచారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్లు తలుపు తట్టి మరీ.. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఐదేళ్ల పాటు.. అవ్వా తాతలు.. దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులు.. ఇలా ప్రతి ఒక్క లబ్ధిదారుడికీ ఎలాంటి కష్టం రాకుండా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటూ.. పింఛను అందజేసింది. కానీ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి నెల్లోనే లబ్ధిదారుల్ని కష్టాల్లోకి నెట్టేసింది. వలంటీర్లు పింఛన్లు ఇచ్చేది లేదనీ.. సచివాలయ ఉద్యోగులు ఇవ్వాల్సిందేనంటూ తెగేసి చెప్పేసింది. అంతే ప్రతి ఒక్క లబ్ధిదారుడూ సోమవారం ఉదయం నుంచి ప్రత్యక్ష నరకం చూశారు.

అయ్యగారు వస్తేనే.. పింఛన్

సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్న సమయంలో రాజకీయాలకు అతీతంగా పింఛన్ల పంపిణీ నిర్వహించారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, సర్పంచ్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ.. ఇలా ఎవరికీ సంబంధం లేకుండా లబ్ధిదారులకు వలంటీర్లు నేరుగా కోడి కూయకముందే తమ పరిధిలో మ్యాపింగ్ అయిన ఇళ్లకు వెళ్లి పింఛను అందించేవారు. కానీ ఈ ప్రభుత్వం ఆ సంతోషాల్ని చెరిపేసింది. ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ.. చివరికి సర్పంచ్, స్థానిక చోటా మోటా నాయకుడు వచ్చిన తర్వాతే పింఛను ఇవ్వాలని నిర్ణయించింది. వారొచ్చి.. పంపిణీ ప్రారంభించిన తర్వాతే లబ్ధిదారులకు అందజేయడం మొదలు పెట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుచ్చెయ్యపేట మండలం దిబిడి గ్రామంలో సచివాలయ ఉద్యోగులు ఉదయం నుంచి ఇంటింటికీ తిరిగి పింఛన్లు అందించగా టీడీపీ నాయకులు తాము వచ్చేవరకు ఇవ్వొద్దంటూ హెచ్చరించారు. దీంతో ఆలయాల వద్ద, స్టేజీల వద్ద, చెట్ల వద్ద గుంపులుగా నిరీక్షించాల్సి వచ్చింది. దేవరాపల్లి మండలంలోని శివారు గ్రామాల ప్రజలు సచివాలయ సిబ్బంది కోసం మండుటెండలో నిరీక్షించారు. వాలాబు పంచాయతీ పరిధిలోని ఇప్పగరువు, పూలగరువు ప్రజలు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రామ కూడలి వద్ద పడిగాపులు కాసి నానా అవస్థలు పడ్డారు.

మేం చెప్పిన చోటికి రండి

సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇస్తారంటూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రగల్భాలు పలికారు. కానీ.. క్షేత్రస్థాయిలో ఎక్కడా పూర్తిస్థాయిలో అమలు కాలేదు. అనేక ప్రాంతాల్లో టీడీపీ, జనసేన చోటా నేతలు సైతం సచివాలయ సిబ్బందికి హుకుం జారీ చేశారు.



ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరులో పింఛన్ పంపిణీ చేస్తున్న హోం మంత్రి అనిత

దీంతో లబ్ధిదారులంతా టీడీపీ, జనసేన నేతలు చెప్పిన చోటికి వెళ్లి పడిగాపులు కాశారు. మరికొన్ని చోట్ల.. ఎమ్మెల్యేలు, మంత్రులు సభలు నిర్వహించి.. లబ్ధిదారుల్ని అక్కడికి తీసుకొచ్చి.. ఇబ్బందులకు గురిచేశారు. పలుచోట్ల సచివాలయ సిబ్బందిపై టీడీపీ, జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కోటవురట్ల మండలం నీలిగుంటలో మొదట టీడీపీ నాయకుడి ఇంటి దగ్గర పంపిణీ చేసి ఆ తర్వాత రామకోవెలకు అందరినీ రమ్మని అక్కడ పంపిణీ చేశారు. దాంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వాలాబు పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో రామాలయం, కమ్యూనిటీ హాల్స్, కూడళ్ల వద్దకు పింఛన్‌దార్లను రప్పించి సొమ్ము పంపిణీ చేశారు. మండల కేంద్రం దేవరాపల్లిలో సైతం పలు వీధుల్లో ఒకే చోట కూర్చుని పింఛన్ల పంపిణీ చేపట్టారు.

సర్వర్లు డౌన్

చాలా చోట్ల సర్వర్ మొరాయించిందంటూ కుంటి సాకులు చెబుతూ మధ్యాహ్నం 12 గంటల వరకు పింఛన్లు ఇవ్వలేదు. బుచ్చెయ్యపేట మండలం పెదమదీన, ఎల్‌బి పురం, మంగళాపురం, మల్లాం తదితర గ్రామాల్లో, నాతవరం మండలంలో పలు సచివాలయాల పరిధిలో సర్వర్లు పనిచేయకపోవడంతో గంటల తరబడి వేచివుండాల్సి వచ్చింది. గున్నెంపూడిలో అంగన్‌వాడీ టీచర్లతో పింఛన్లు పంపిణీ చేయడంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆలనపాలన చూసేవారే కరువయ్యారు.

కూటమి స్పెషల్ ట్యాక్స్‌తో రూ.500 కట్

మూడు నెలల అదనపు సొమ్ముతో కలిపి మొత్తం రూ.7000 పంపిణీ చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించింది. కానీ లబ్ధిదారులకు మాత్రం చాలా ప్రాంతాల్లో కూటమి నేతలు రూ.6000 నుంచి రూ.6500 మాత్రమే అందజేశారు. తమకు రావల్సింది రూ.7 వేలు కదా.. అని లబ్ధిదారులు అడిగితే.. మేం ఇంతే ఇస్తాం.. తీసుకుంటే తీసుకోండి.. లేదంటే.. ఆ డబ్బులు కూడా ఇచ్చి వెళ్లిపోండి అంటూ హెచ్చరించడంతో.. చేసేది లేక వారిచ్చిందే.. తీసుకొని వచ్చేశారు.

తొలి రోజు 2,63,033 మందికి పంపిణీ

జిల్లాలో సోమవారం పింఛన్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం జిల్లావ్యాప్తంగా 2,63,033 మందికి రూ.174 కోట్ల 67 లక్షలు పంపిణీ చేశారు. అత్యధికంగా బొండవానిపాలెం గ్రామంలో 409 పింఛన్లకు 376 పంపిణీ చేసినట్లు కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి వెల్లడించారు.

నానా ఇబ్బందులు



పింఛన్ సొమ్ము తీసుకోవడానికి నానా ఇబ్బంది పడ్డాం. గంటల తరబడి లైన్ కట్టాల్సి వచ్చింది. మా పేరు ఎవరి వద్ద ఉందో తెలియక అయోమయం. గతంలో మాదిరిగా వలంటీర్ల ద్వారా ఇంటికే వచ్చి పింఛన్లు అందిస్తే బాగుండేది. ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

– రోమాల అప్పాజీ, కశింకోట

తొలి నెలలోనే 'కోత' మొదలు

● 2,175 మంది పింఛన్లకు మంగళం

సాక్షి, అనకాపల్లి: 2014లో అధికారంలోకి రాగానే జన్మభూమి కమిటీల పేరిట... ఉన్న పెన్షన్లకు టీడీపీ ప్రభుత్వం ఎలా కోత విధించిందో.. ఈసారీ సీన్ రిపీట్ చేసింది. ఈ ఏడాది ఎన్నికల నోటిఫికేషన్ సమయానికి ఏప్రిల్ నెలలో అనకాపల్లి జిల్లాలో 2,66,208 మంది పింఛనుదారులకు ఫించను పంపిణీ చేస్తే... ఈ నెలకు వచ్చే సరికి 2,64,033 మందికి మాత్రమే పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. అంటే.. అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకంగా 2,175 మంది పింఛన్లకు కోత విధించినట్లు తెలుస్తోంది. దీని వెనుక స్థానిక టీడీపీ నేతల హస్తం ఉన్నట్లు సమాచారం. తమకు అనుకూలంగా లేని వారిని గుర్తించి.. వారి పేర్లని పింఛన్ల జాబితా నుంచి తొలగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మొత్తం రూ.174.67 కోట్లు అందించాల్సిన ఉన్నా.. తొలిరోజున అష్టకష్టాలకు గురిచేసి 2,47,862మంది లబ్ధిదారులకు కేవలం రూ.164.00 కోట్లు మాత్రమే పంపిణీ చేశారు.

పింఛన్ నిలిపేశారని ఒంటరి మహిళ ఫిర్యాదు

నర్సీపట్నం: గత ఆరేళ్లుగా సామాజిక పింఛన్ తీసుకుంటున్న ఒంటరి మహిళ ఆకోజు రామలక్ష్మి ఈ నెల పింఛన్ నిలుపుదల చేయడంతో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ఆర్డీవో హెచ్.వి.జయరాంకు మొరపెట్టుకుంది. మున్సిపాలిటీ 27వ వార్డు శివపురంలో నివాసం ఉంటున్నానని, 2018 నుంచి తను ఒంటరి మహిళ పింఛన్ పొందుతున్నానని పేర్కొంది. సచివాలయ సిబ్బంది తన ఇంటికొచ్చి భర్త మరణ ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని అడిగారని, తన వద్ద ఉన్న పింఛన్ అర్హత సంబంధించిన పత్రాలను మున్సిపల్ అధికారులకు అందజేశానని ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లింది. తను నివాసం ఉండే ఇల్లు శిథిలావస్థకు చేరడంతో ఇంట్లో సామగ్రి, కాగితాలు చెదలు పట్టిపోయాయన్నారు. తన పింఛన్ ఇప్పించాలని ఆర్డీవోను వేడుకుంది.

మరికొంతకాలం ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం (విశాఖ): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రస్తుతం నడుస్తున్న పలు ప్రత్యేక రైళ్ల మరికొంతకాలం పొడిగిస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సందీప్ తెలిపారు. సికింద్రాబాద్–అగర్తలా(07030) వీక్లీ స్పెషల్ ప్రతీ సోమవారాలలో సాయంత్రం 4.35 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి మరుసటిరోజు తెల్లవారు 4.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఇక్కడ నుంచి 4.40 గంటలకు బయల్దేరి ప్రతీ గురువారాల్లో తెల్లవారు 3 గంటలకు అగర్తలా చేరుకుంటుంది. ఈ స్పెషల్ జూలై 1వ తేదీ నుంచి సెప్టెంబరు 30వ తేదీ వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో అగర్తలా– సికింద్రాబాద్(07029) వీక్లీ స్పెషల్ ప్రతీ శుక్రవారం ఉదయం 6.20 గంటలకు అగర్తలాలో బయల్దేరి ఆదివారం తెల్లవారు 3.05 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఇక్కడ నుంచి 3.25గంటలకు బయల్దేరి అదేరోజు సాయంత్రం 4.15గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. సికింద్రాబాద్–సంత్రగచ్చి(07221) బై వీక్లీ స్పెషల్ ప్రతీ మంగళ, శని వారాల్లో ఉదయం 6.45 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి అదేరోజు రాత్రి 7.55 గంటలకు దువ్వాడకు, మరుసటిరోజు ఉదయం 10.52 గంటలకు సంత్రగచ్చి చేరుకుంటుంది. ఈ స్పెషల్ ఈనెల 2 నుంచి సెప్టెంబరు 28వ తేదీ వరకు నడుస్తుంది.

తిరుగు ప్రయాణంలో సంత్రగచ్చి–సికింద్రాబాద్(07222) స్పెషల్ ప్రతీ బుధ, ఆదివారాలలో మధ్యాహ్నం 12.20 గంటలకు సంత్రగచ్చిలో బయల్దేరి మరుసటిరోజు తెల్లవారు 3.20 గంటలకు దువ్వాడకు, అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ స్పెషల్ ఈనెల 3వ తేదీ నుంచి సెప్టెంబరు 29వ తేదీ వరకు నడుస్తుంది.

మంగమ్మకు వైద్య సేవలు

సాక్షి ఎఫెక్ట్..

● ఇంటికి వెళ్లి పరీక్ష చేసి మందులిచ్చిన పీహెచ్‌సీ వైద్యాధికారి

రాంబిల్లి: దిమిలిలో కొడుకుల సంరక్షణకు దూరమైన కొసనం మంగమ్మ (80)కు సోమవారం దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్.వెంకటేష్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సాక్షి దినపత్రికలో రెండు రోజులుగా వస్తున్న కథనాలకు మానవతా దృక్పథంతో ఆయన స్పందించారు. కొడుకులు తిండి పెట్టకపోవడంతో ఆమె ఆరోగ్యం క్షీణించిందేమోనన్న అనుమానంతో ఆయన వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సాక్షితో మాట్లాడుతూ, బాగా వృద్ధురాలు కావడంతో తానే ఆమె ఇంటికి వచ్చి వైద్య సేవలు అందించినట్టు చెప్పారు. ఆయన వెంట ఆరోగ్య విస్తరణాధికారి ఎస్.ఎస్.వి.ఎస్.రాజు, ఆరోగ్య పర్యవేక్షకుడు చోడిపిల్లి ధనరాజు ఉన్నారు.

అమ్మకు బెదిరింపులు

మంగమ్మను కొడుకులు, మనవలు చూడకపోగా ఆమెపై బెదిరింపులకు దిగుతున్నారు. పత్రికల్లో వార్తలు రావడంతో వృద్ధురాలిపై భౌతిక చర్యలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆమె సాక్షికి తెలిపారు. ఇదిలావుండగా తల్లిని చూడని కొడుకులు మరో ఎత్తుగడ వేశారు. సర్పంచ్ బంగారు చిలుకు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణలతో ఇదే గ్రామానికి చెందిన గేదెల శ్రీనివాసరావులను సోమవారం ఇంటికి తీసుకు వెళ్లారు. ఆమెను భయభ్రాంతులకు గురి చేసి.. కొడుకులు తనను చూడలేదన్న విషయం నిజం కాదని, తాను పత్రికల వారికి అలా చెప్పలేదని ఆమెతో మాట్లాడించి.. దానిని వీడియో తీశారు. గేదెల శ్రీనివాసరావు సూచనల మేరకు వీడియో రికార్డు చేశారు. దీంతో మరోసారి మంగమ్మ మీడియాను ఆశ్రయించింది. తన కొడుకులు, మనవలు తనను తీవ్రంగా బెదిరిస్తున్నారని, అంతేగాక తనకు కూరలు కొని ఇస్తున్న ఏఎన్ఎం భర్తను సైతం తిడుతున్నారని మంగమ్మ వాపోయింది. పోలీసులు తనకు న్యాయం చేయాలని వేడుకుంది.



మంగమ్మకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ వెంకటేష్

జాలర్లకు చేపల పంట



జలాశయంలో చేపల వేట (ఇన్‌సెట్) వలలో చిక్కిన చేపలు

● తాండవలో మత్స్య వేట

గొలుగొండ: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో జాలర్లకు చేపల పంట పండింది. వారం రోజుల నుంచి ధారకొండ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు ధారగెడ్డ, బోరింగ్‌గెడ్డ, బొడ్డేరు గెడ్డలు పొంగి ప్రవహించి తాండవ జలాశయంలోకి నీరు చేరుతోంది. కొత్త నీరు చేరడంతో జలాశయంలో చేపల వేట ముమ్మరంగా సాగుతోంది. తాండవ జలాశయంలో 400 మంది వరకు జాలర్లు వేట సాగిస్తున్నారు. అటు అల్లూరి జిల్లా రత్నంపేట, కొత్తూరు, ఇటు అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జాలర్ల పేట, గొలుగొండ మండలం జోగుంపేట, సాలికమల్లవరం, అమ్మపేట, గాదంపాలెం, విప్పలపాలెం, వెంకటాపురం, పొగచెట్లపాలెం గ్రామాల జాలర్లు జలాశయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలకు చేపలు దండిగా దొరకడంతో మంచి ఆదాయం వస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జలాశయంలో సహజ సిద్ధంగా పెరిగిన చేపలు కావడంతో ఎంతో డిమాండ్ ఉంటోంది. కిలో రూ.150 వరకు అమ్మకాలు సాగిస్తున్నారు. రోజూ తెల్లవారు వెళ్లి వేట సాగించి పట్టిన చేపలను ఇక్కడే వ్యాపారులకు విక్రయిస్తున్నారు.

పటిష్టమైన దేశ నిర్మాణం జీఎస్టీతో సాధ్యం



భారత క్రికెటర్ భరత్‌ను సత్కరిస్తున్న జీఎస్టీ కమిషనర్ శ్రీధర్, గోయాల్

మద్దిలపాలెం (విశాఖ) : పటిష్టమైన దేశ నిర్మాణం జీఎస్టీతోనే సాధ్యమవుతుందని దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య డీఆర్‌డీ సూర్యప్రకాశరావు అన్నారు. సెంట్రల్ జీఎస్టీ విశాఖ జోన్ వస్తువు సేవా పన్ను 7వ వార్షికోత్సవాన్ని సోమవారం సెంట్రల్ జీఎస్టీ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యప్రకాశరావు, భారత్ క్రికెటర్ కేఎస్ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్‌ను జీఎస్టీ ప్రిన్సిపాల్ కమిషనర్ ఎస్.శ్రీధర్, ఆడిట్ కమిషనర్ రిషి గోయల్ సత్కరించారు.

తాండవ ప్రాజెక్టులో పెరిగిన నీటిమట్టం

● 5 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నాతవరం: జిల్లాలో మేజరు ప్రాజెక్టు తాండవ రిజర్వాయరులో నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పది రోజుల వ్యవధిలో ఐదడుగులకుపైగా నీటి మట్టం పెరిగింది. ఇక్కడ పది రోజుల క్రితం 355 అడుగులు మాత్రమే నీటిమట్టం ఉండేది. ఎగువ ప్రాంతం నుంచి ఇన్‌ఫ్లో ఐదు వేల క్యూసెక్కులకుపైగా నీరు వచ్చి చేరుతోంది. దాంతో సోమవారం సాయంత్రానికి 360.4 అడుగుల నీటి మట్టం ఉంది.

రిజర్వాయరు ప్రమాద స్థాయి నీటిమట్టం 380 అడుగులు కాగా, డెడ్ స్టోరేజీ 345 అడుగులుగా పరిగణిస్తారు. ఈ ప్రాజెక్టు కింద అనకాపల్లి జిల్లాలో నర్సీపట్నం, పాయకరావుపేట, కాకినాడ జిల్లాలో తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో 52 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు చెరువుల్లో నీరు చేరడం, తాండవ ప్రాజెక్టులో నీటి నిల్వలు మోస్తరు పెరగడంతో రైతులు ధైర్యంగా వరిపోతలు వేస్తున్నారు. ఇదే విధంగా వర్షాలు కురిసి ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో పెరిగితే సాగునీటికి ఢోకా ఉండదని ప్రాజెక్టు నాతవరం సెక్షన్ జేఈ శ్యామ్‌కుమార్ తెలిపారు.



తాండవ రిజర్వాయరులో పెరుగుతున్న నీరు

ప్రమాద స్థాయిలో పెద్దేరు జలాశయం

మాడుగుల: కేచ్‌మెంట్ ఏరియాలో నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పెద్దేరు జలాశయంలోకి 200 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో జలాశయం నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. మరింత నీటి మట్టం పెరిగితే గేట్లు ఎత్తి వరద నీరు దిగువకు విడుదల చేయడానికి అధికారులు అప్రమత్తం అయ్యారు. వరినారు ఎదిగితే రైతుల తీర్మానంతో జలాశయం నుంచి సాగు నీరు విడుదల చేస్తామని, 15 వేల ఎకరాల ఆయకట్టుకు సరిపోతుందని జేఈ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

క్లుప్తంగా

క్రీడా కోటాలో ట్రిపుల్ ఐటీకి ఎంపిక


కె.దిలీప్‌భగవాన్ వై. చందురాజు ఎన్. నవీన్

కశింకోట: కశింకోట డీపీఎన్ జిల్లా పరిషత్ హైస్కూలుకు చెందిన ముగ్గురు విద్యార్థులు క్రీడా కోటా కింద ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి ఎంపికయ్యారు. కె.దిలీప్ భగవాన్, వై. చందు రాజు, ఎన్. నవీన్ ఎంపికైన వారిలో ఉన్నారని హెచ్ఎం ఎంఆర్వీ అప్పారావు తెలిపారు. వీరు ఈ నెల 4న నూజివీడుకు వెళ్లనున్నారన్నారు. వీరి ఎంపిక పట్ల హెచ్ఎంతోపాటు పీడీ వి.ప్ర భాకరరావు,ఉపాధ్యాయ బృందం అభినందిం చారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ


జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు

నర్సీపట్నం: ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో నర్సీపట్నం క్రీడాకారులు పతకాలు సాధించారు. బ్యాడ్మింటన్ అసోసియే షన్ ఆఫ్ విశాఖపట్నం ఆధ్వర్యంలో వైజాగ్‌లో గత నెల 27 నుంచి 30వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించారు. ఈ టోర్నీలో అండర్ -11 బాలుర సింగిల్ విభాగంలో యలమం చిలి పృథ్వీమణికంఠ, బాలికల సింగిల్ విభా గంలో టి.సాహితీ రన్నరప్‌గా నిలిచారు. అం డర్ -15 బాలికల డబుల్ స్లోలో జి.సంహిత రన్నరప్‌గా నిలిచింది. వీరికి అసోసియేషన్ కార్యదర్శి పల్లా శ్రీనివాసరావు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

12 అడుగుల పాము హతం


హతమార్చిన పాముతో రైతు

నాతవరం: మండలంలో చమ్మచింత మాధవనగరం గ్రామాలు మధ్య పామా యిల్ తోటలో రైతులు 12 అడుగులు పామును హత మార్చారు. ప్రతి రోజు మాదిరిగానే సోమవారం రైతులు తమ వ్యవసాయ భూమిలో పనులు చేసు కుంటున్నారు. ఒక్కసారిగా పాము పొదలోంచి బయ టకొచ్చి బుసలు కొడుతుం డడంతో పనులు చేసుకునే రైతులు భయాందోళనకు చెందారు. తోటలో పామా యిల్ గెలలు కోసే కర్రతో రైతులు పామును హతమ ర్చారు. అనంతరం దానిని రైతులు సమీపంలో గెడ్డలో దహనం చేశారు.

'ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ'కు 136 అర్జీలు


అర్జీదారుల వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటున్న ఎస్పీ మురళీకృష్ణ

తుమ్మపాల : నూతన ప్రభుత్వ మార్గదర్శకాల అను గుణంగా ప్రజా సమస్యలను త్వరితగతిన అర్జీదా రులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మంది రంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్ర మంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన అర్జీదారుల అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. అర్జి దారుల సమస్యలను సావధానంగా వింటూ వారి అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పరి ష్కార నిమిత్తం పంపించారు. 12 నమోదు కేం ద్రాల ద్వారా మొత్తం 136 ఫిర్యాదులు వచ్చాయ న్నారు. రెవెన్యూ (సీసీఎల్ఎ) సంబంధించి 82 ఫిర్యాదులు, సర్వే లాండ్స్‌కు సంబంధించి 10 దరఖాస్తులు, పోలీసు శాఖకు సంబంధించి 9 దరఖాస్తులు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధిం చి 4 ఫిర్యాదులు, ఇతర శాఖలకు సంబంధించి 31 ఫిర్యాదులు నమోదయ్యాయి. వీటిని పరిశీలించి సత్వర పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్ ప్లాట్‌లపై వినతి

డీపట్టా ద్వారా సాగు చేసుకుంటున్న భూములను ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుని తమకు కేటా యించిన 18 సెంట్ల ప్లాట్‌ను నేటికీ రిజిస్ట్రేషన్ చేయాలేదని అనకాపల్లి మండలం రొంగలివాని పాలెం గ్రామానికి చెందిన రైతు వై.కృష్ణ కలెక్టర్‌కు వినతి అందించారు. మండల స్థాయి అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని, తమకు న్యాయం చేయాలని కోరారు.

కనీస వేతనం కోసం...

ప్రభుత్వ వైద్య సంస్థలైన వైద్య కళాశాలలు, బోధనాసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ప్రాం తీయ ఆసుపత్రులు, సామాజిక వైద్య ఆరోగ్య కేం ద్రాలలో పారిశుధ్యం, భద్రతా, చెద పురుగుల నివా రణ నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్- వర్కర్స్ యూని యన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిం చారు.

అనకాపల్లి : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హించ తలపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయం లో సోమవారం నిర్వహించారు. ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ వివిధ ప్రాంతాల నుంచి సమస్యల పరిష్కారం కోసం వచ్చిన బాధితుల సమస్యలను తెలుసుకుని వారి ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమం లో మొత్తం 22 ఫిర్యాదులు రాగా వాటిలో ఆస్తి తగా దాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ వంటి ఫిర్యాదులు నమోదయ్యాయి. కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ సావిత్రి పాల్గొన్నారు.

వేంపాడు కుర్రాడు... పరిశోధనల్లో మెరిశాడు..

- ఎలక్ట్రానిక్స్‌లో ప్రతిభ చూపుతున్న ఆనంద్
- గ్రామీణ ప్రాంతం నుంచి సౌత్‌కొరియాలో పరిశోధనల స్థాయికి
- హైబ్రీడ్ ఎనర్జీ హార్వెస్టర్ రూపకల్పనలో విశేష కృషి


సౌత్‌కొరియాలోని కియాంగ్‌హీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ జేసూయుతో ఆనంద్

నక్కపల్లి : పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదు. ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకాదని, పరిశోధనల్లో ప్రతిభకు అసలే అడ్డు కాదని నిరూ పించాడు గ్రామీణ యువకుడు. సాధారణపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదు వుకుని ప్రతిభ కనబరిచి విదేశాల్లో ఎలక్ట్రానిక్స్ రం గంలో పరిశోధనలు (పీహెచ్‌డీ) చేసే స్థాయికి ఎది గాడు కూరాకుల ఆనంద్. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వేంపాడుకు చెందిన కూరాకుల చిరం జీవి టైలరింగ్ వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇతని కుమారుడు కూరాకుల ఆనం ద్ పదో తరగతి వరకు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠ శాలలో చదివాడు. ఇంటర్, డిగ్రీలు పాయక రావుపేట శ్రీప్రకాష్ కళాశాలలో చదివాడు. ఎంఎ స్సీ టెక్ (ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్‌లో) స్పెషలైజేషన్ చేసేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (వరంగ ల్)లో సీటు సంపాదించాడు. అక్కడ పీజీ పూర్తి చేసుకుని ఎలక్ట్రానిక్స్ రంగంలో మరింత పురోగతి సాధించే దిశగా ఆలోచనలు చేశాడు. ఇతని ఆలోచ నలు, ప్రతిభకు, పరిశోధనలకుగాను సౌత్ కొరి యాలో కీయాంగ్‌హీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేసే అవకాశం లభించింది. ఏడాది నుంచి అదే యూనివర్సిటీలో ఉంటూ హైబ్రీడ్ ఎనర్జీ హార్వెస్టర్, ఇంటిగ్రేటెడ్ ఎనర్జి స్టోరేజ్ సర్క్యూట్/ డిటెక్షన్ సిస్టం వంటి ప్రాజెక్టులపై తన ప్రతిభ కనపరుస్తు న్నాడు. కియాంగ్‌హీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జేసూ యూ నేతృత్వంలో పరిశోధనల్లో భాగంగా సౌకర్యవంతమైన పిజిఎ (పాలిగ్లూకోసమైన్) మిశ్ర మాన్ని అభివృద్ధి చేసి ఫిల్మ్/పిడిఎంఎస్(పాలిడిమె థైల్‌సిలోక్సేన్) ఆధారిత హైబ్రీడ్ ఎనర్జి హార్వెస్టర్‌ను రూపొందించాడు. ఇది సింథసైజ్డ్ అల్యూమినియం , టైటనేట్ సూక్ష్మ కణాలతో నిర్మితమై అధిక పని తీరు అందిస్తుందని ఆనంద్ చెబుతున్నాడు. అదనంగా పాలిమర్ మిశ్రమ ఫిల్మ్ పరికరాన్ని కూడా రూపొందించినట్టు ఆనంద్ తెలిపాడు. తమ పరిశోధన ఫలితాలు ప్రముఖ అకడమిక్ జర్నల్ అడ్వాన్స్‌డ్ ఫంక్షనల్ మెటీరియల్స్‌లో కూడా ప్రచురించబడ్డాయన్నాడు. ఆనంద్ చేస్తున్న ఈ హార్వెస్టింగ్ టెక్నాలజీ పరిశోధన రంగంలో మైలురా యిగా నిలుస్తోంది. ఆనంద్ చేస్తున్న పరిశోధనలు వేంపాడు గ్రామానికి గర్వకారణం కాబోతున్నాయి. ప్రపంచ పటంలో వేంపాడుకు గుర్తింపు తీసుకు రాబోతున్నాయి.

ఈ సందర్భంగా ఆనంద్ తండ్రి చిరంజీవి మాట్లాడుతూ ఆనంద్‌కు చిన్నప్పటి నుంచి పరిశోధ నలు చేయాలనే ఆలోచన ఉండేదన్నారు. టైలరింగ్ ద్వారా తనకు వచ్చిన కొద్ది సంపాదనతోనే ఆనం ద్‌ను డిగ్రీ వరకు చదివించానని తన కష్టానికి , ఆనంద్ ప్రతిభ తోడయిందన్నాడు. ప్రతి తరగతి లోను మెరిట్ స్టూడెంట్‌గా నిలవడం వల్లే నేడు ఎల క్ట్రానిక్స్‌రంగంలో పరిశోధనలకు గాను సౌత్‌కొరియా వెళ్లడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో పీహెచ్‌డీ పూర్తి చేసి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందే పరిశోధనలతో మైలురాయిని చేరుకుని తిరిగొస్తాడనే నమ్మకం ఉందన్నారు.

'హైడ్రోపవర్ ప్లాంట్ సర్వే నిలిపివేయాలి'


గిరిజనులతో కలిసి ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు వెంకన్న, బీటీ దొర

దేవరాపల్లి : దేవరాపల్లి, అనంతగిరి మండలాల సరిహద్దులోని సరియా జలపాతం సమీపంలో రిజర్వ్ ఫారెస్టులో హైడ్రో పవర్ ప్లాంట్ రహస్య సర్వేను తక్షణమే నిలుపుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి. వెంకన్న, మండల కార్యదర్శి బి.టి.దొర డిమాండ్ చేశారు. సరియా ప్రాంతంలోని కలకత్తాలోని అదాని కంపెనీకి చెం దిన కొందరు రహస్య సర్వే చేపడుతున్నారన్నారు. ఈ మేరకు హైడ్రో పవర్ ప్లాంట్ కోసం సర్వే చేస్తున్న ప్రాంతాన్ని సోమవారం సరియా గ్రామ స్తులతో కలిసి పరిశీలించారు. అనంతరం సరియా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి, అక్కడే నిర సన చేపట్టారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ ఈ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణం చేప డితే దేవరాపల్లి మండలంలోని వాలాబు ప్రాంతం లో సగం మేర గ్రామాలకు, అనంతగిరి మండలం లోని మరికొన్ని గ్రామాలకు, చీడికాడ మండలం లోని కోనాం ఆయకట్టుదార్లకు తీవ్ర ముప్పు ఏర్ప డుతుందన్నారు. ఈ ప్రాంతంలోని గిరిజనులను మోసం చేసి, ఫారెస్టు అధికారుల కళ్లు గప్పి రహ స్యంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఇదే మాది రిగా దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయ తీలో పవర్ ప్రాజెక్టు కోసం పనులు ప్రారంభించగా గిరిజనులు ముక్త కంఠంతో వ్యతిరేకించారన్నారు. సరియాలో సైతం తక్షణమే సర్వే నిలుపుదల చేయ కుంటే గిరిజనులతో కలిసి ప్రత్యక్ష పోరాటానికి దిగేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో జర్రా రామరాజు, రాజుబాబు, సిరగం లక్ష్మణరావు, రంగిసింగి దేముడు, జర్రా అప్పలరాజు పాల్గొన్నారు.

వైద్యాధికారికి సత్కారం


వైద్యాధికారిని సత్కరిస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు

మాకవరపాలెం: అవంతి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు సోమవారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి సీతారామలక్ష్మిని వారంతా ఘనంగా సత్కరించారు. అత్యవసర వేళల్లో డాక్టర్లు అందించే సేవలు ఎనలేనివని ఎన్ఎ స్ఎస్ ఆఫీసర్ రవికిరణ్ అన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అనురాధ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మహత్యకు పాల్పడుతున్న మహిళను రక్షించిన పోలీసులు


బాధిత మహిళ, ఇద్దరు పిల్లలతో ఎస్.ఐ సత్యారావు

అల్లిపురం (విశాఖ): కుటుంబ సమస్యల కారణం గా ఓ వివాహిత, తన ఇద్దరి పిల్లలతో ఆర్కేబీచ్‌లో ఆత్మహత్యకు పాల్పడుతుండగా మహారాణిపేట పోలీసులు రక్షించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమ యంలో ఓ వివాహిత తన ఇద్దరి పిల్లలతో బీచ్‌లోకి వెళ్తుండగా పి.గౌరీశ్వరరావు అనే వ్యక్తి వారిని గమ నించి అనుమానంతో డయల్ 112కి ఫోన్ చేసి సమాచారం అందజేశాడు. దీంతో కంట్రోల్ రూమ్ సిబ్బంది మహారాణిపేట పరిధిలో నైట్‌డ్యూటీలోని టూటౌన్ సీఐ బి.తిరుమలరావు, క్రైం ఎస్.ఐ ఎ.సత్యారావు సమాచారం అందజేయడంతో ఆయన తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. బీచ్‌లో తన ఇద్దరి పిల్లలతో ఆత్మహత్యకు పాల్పడు తుండగా గుర్తించి ఆమెను రక్షించి, వివరాలు తెలు సుకున్నారు. తనది కంచరపాలెం అని, భర్త, తల్లి దండ్రులతో కలిసి నివసిస్తున్నట్లు తెలిపింది. తన భర్త ప్రతిరోజు తాగివచ్చి తనను, తన తల్లిదం డ్రులను తీవ్రంగా హింసిస్తున్నాడని, ఆదివారం రాత్రి కూడా తనను కొట్టడంతో ఆత్మహత్య చేసుకో వాలని నిర్ణయించుకున్నానని తెలిపింది. బాధితు రాలిని, పిల్లలను ఆమె సోదరుడి పోలీసులు అప్ప గించారు. సీఐ బి.తిరుమలరావు, ఎస్.సత్యారావు, కానిస్టేబుల్ నాగలక్ష్మిలను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రాత బాగ్చి అభినందించారు.

స్థల వివాదంలో పరస్పర కేసులు నమోదు


బాధితుల ఇంటి ముందు టీడీపీ నాయకులు వేసిన పాక

కోటవురట్ల : ఇద్దరు మహిళలపై టీడీపీ నాయకుల దాష్టీకం ఘటనలో ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ రమణయ్య తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ ఆదివారం రాత్రి ఆర్అండ్‌బీ స్థలం లో పాకలు వేసే విషయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగినట్టు తెలిపారు. దాడిలో గాయపడిన బాధిత మహిళ మాడెం వరలక్ష్మి ఫిర్యాదు మేరకు సెక్షనులు 354, 323, 506 ఐపీసీ ప్రకారం కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇదే కేసులో ప్రతి వర్గానికి చెందిన పబ్బు మణిలక్ష్మి ఫిర్యాదు మేరకు సెక్షను 324 ఐపీసీ కింద కేసు నమోదు చేశామని, దర్యాప్తును నిష్పక్షపాతంగా త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అయినా...దర్జాగా కబ్జా

వివాదంతో ఘర్షణ జరిగినా టీడీపీ నాయకులు ఆర్ అండ్‌బీ స్థలంలో యదావిధిగా పాక వేశారు. కనీసం రెవెన్యూ అధికారులు దీనిపై విచారణ చేపట్టలేదని పలువురు విమర్శలు చేస్తున్నారు. కాగా ఏం జరిగినా పాక వేసి తీరుతాం అనే ధోర ణిలో టీడీపీ నాయకులు ఉండగా పాకను తొలగిం చి తమకు న్యాయం చేయాలని బాధిత మహిళలు కోరుతున్నారు.

రైల్వేస్టేషన్‌లో 59కేజీల గంజాయి స్వాధీనం


రైల్వేస్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న గంజాయితో జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది

తాటిచెట్లపాలెం: విశాఖ రైల్వేస్టేషన్‌లో సోమవారం 59 కిలోల గంజాయిని రైల్వేపోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గవర్నమెంట్ రైల్వే పోలీసులు తెలి యజేసిన వివరాలు... జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది, ఆర్పీ ఎఫ్ మహిళా ఎస్ఐ కీర్తిరెడ్డి, సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం రైల్వేస్టేషన్‌లో పలు ప్లాట్‌ఫారాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మధ్యప్రదేశ్‌కు చెందిన ఆశీష్, బుద్‌సైన్, రాకేష్‌కుమార్ హరిజన్‌లు తమ లగేజీలలో సుమారు రూ.2.95లక్షల విలువైన గం జాయిని రవాణా చేస్తుండడాన్ని గమనించారు. వీరిని అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరపరిచినట్లు చెప్పారు. గంజాయిని సీజ్ చేసి నట్లు జీఆర్పీ సిబ్బంది తెలిపారు.

ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ కమిటీ

- డీఎల్‌సీసీ చైర్‌పర్సన్ డాక్టర్ ఉష


మాట్లాడుతున్న జిల్లాస్థాయి ఫిర్యాదుల కమిటీ చైర్‌పర్సన్ ఉష

మహారాణిపేట (విశాఖ): పనిచేసే చోట మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురికాకుండా ఉం డేందుకు ఇంటర్నల్ కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ (డీఎల్‌సీసీ) చైర్ పర్సన్ డాక్టర్ పి. ఉష వెల్లడించారు. అధికారులు కమిటీని ఏర్పాటు చేయకపోతే రూ.50వేల జరి మానా విధిస్తామని హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం అనం తరం జిల్లా అధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యో గులు లైంగిక వేధింపుల నుంచి రక్షించడానికి, సురక్షి తమైన పని వాతావరణాన్ని కల్పించడానికి 2013లో పోష్ (పీవోఎస్‌హెచ్)చట్టం అమల్లోకి వచ్చింద న్నారు. ఈ చట్టం ద్వారా 10 మందికి మించి సిబ్బం ది ఉన్న కార్యాలయాల్లో తప్పని సరిగా ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు చేయాలని, అందులో ఒక మహిళా ఉద్యోగిని నియమించాలన్నారు. మహిళా ఉద్యోగులు పనిచేసే చోట వారి మనోభావాలు దెబ్బ తినేలా మాట్లాడిన, లైంగిక చర్యలకు పాల్పడిన అటు వంటి అధికారులు, యజమానులు శిక్షార్హులన్నారు. సురక్షిత పని వాతావరణం, రక్షణ లేని మహిళా ఉద్యోగుల ఫిర్యాదులను స్వీకరించేందుకు జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ ఉందని, దానికి చైర్‌పర్స న్‌గా తాను, కార్యదర్శిగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారి డాక్టర్ జి. జయదేవి ఉంటున్నట్లు చెప్పారు. ప్రతి కార్యాలయంలో ఒక ఇంటర్నల్ కమిటీ ఏర్పాటుచేసి, ఆ కమిటీ వివరాలు తమకు అందజేయాలన్నారు.

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ఎంవీపీకాలనీ (విశాఖ): ఎంవీపీ కాలనీలోని సర్దార్ గౌతు లచ్చన్న బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.శ్రీదేవి వెల్లడించారు. ఉమ్మడి జిల్లాకు చెం దిన అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకో వాలన్నారు. 200 మందిని శిక్షణకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. 2 నెలల శిక్షణ సమయంలో రూ.3 వేలు స్టైఫండ్, రూ.1000 విలువచేసే స్టడీ మెటీరియల్ అభ్యర్థులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి 10 ఏళ్లు జైలు

విశాఖ లీగల్: యువతిని వివాహం చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన వ్యక్తికి పది ఏళ్లు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ విశాఖ నగ రంలోని షెడ్యూల్ కులాలు తెగల ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి పి.స త్యదేవి సోమవారం తీర్పు చెప్పారు. ఈ కేసులో నిందితులందరికీ జరిమానా విధించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వి.ఆర్.మూర్తి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితులు సుకారాపు గిరీష్ (37), అతని భార్య ఎస్.విజయ జ్యోతి, రేగాడ తలుపులమ్మ, సుర్ల కొండమ్మ ఉమ్మడి విశాఖ జిల్లా కొయ్యూరు మండలానికి సమీపంలోని వైన్ పాకాల గ్రామానికి చెందినవారు. బాధితురాలు (25) కూడా అదే గ్రామ నివాసి. ఆమె గిరిజన యువతి, అవి వాహిత. నిందితుడు గిరీష్, కొండలమ్మ మధ్య పరిచయం ఏర్పడింది. ఆ పరి చయం ప్రేమగా మారింది. ప్రేమతో ఇద్దరు శారీరకంగా దగ్గరయ్యారు. 2021 ఆగస్టు 14వ తేదీ నుంచి పలుమార్లు బాధితురాలుపై లైంగిక దాడికి పాల్ప డ్డాడు. ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, గర్భవతిని చేశాడు. బాధితురా లికి ఒక కొడుకు పుట్టి చనిపోయాడు. అప్పటికే నిందితుడు గిరీష్ ఇద్దరు పిల్లల తండ్రి. తనను వివాహం చేసుకోవాలని పలుమార్లు ఆ యువతి ఒత్తిడి చేసినా ప్రయోజనం లేకపోయింది. గిరీష్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు యువతిని పలుమార్లు శారీరకంగా హింసించారు. యువతి ఫిర్యాదు మేరకు కొయ్యూరు పోలీసులు నిందితులపై భారతీయ నేర సంహిత సెక్షన్ 417, 376 ,323, 506,509,279 కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితుడు గిరీష్‌కి పది ఏళ్ల జైలు,ఇతర నిందితులకు వివిధ సెక్షన్ల కింద జరిమానా విధించారు.

బాలికను వేధించిన కేసులో ...


పాఠశాల విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి ఏడాది జైలు, రూ.10 వేలు జరిమానా విధిస్తూ నగరంలోని పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది సోమవారం తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనం గా మరో మూడు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలు ఎలా ఉన్నాయి. బాధిత బాలిక స్థానిక ద్వారకానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతంపేట ప్రాంతంలో బంధువుల ఇంట్లో ఉంటుంది. ఇంటికి సమీపంలోని పాఠశాలలో చదువుకుంటోంది. అదే ప్రాంతానికి చెందిన కొమ్ము లక్ష్మీనారాయణ..ఇందిరా గృహకల్ప ఇంట్లో నివసిస్తున్నాడు. ప్రైవేటు పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. పాఠశాల విడిచిపెట్టిన తరువాత బాలిక ఇంటికి సమీపంలో ట్యూషన్‌కు వెళ్లేది. ఆ సమయంలో మోటార్ సైకిల్‌పై వచ్చి బాలికను వేధించేవాడు. 2020 మే 29వ తేదీన సీతంపేటలోని అయ్యం గార్ బేకరీ దగ్గర ఆమె చున్నీ లాగి ఇబ్బంది పెట్టాడు. స్థానికులు జరిగిన సం ఘటనను కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు ద్వారకానగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ సూర్యకళ నిందితుడిపై పోక్సో చట్టం సెక్షన్ 12 కింద కేసు నమోదు చేసి నేరాభియోగపత్రాన్ని దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు. నిందితుడు జరిమానా సొమ్మును బాలికకు ఇవ్వాలని న్యాయమూర్తి తీర్పులో స్పష్టం చేశారు.

కొత్తచట్టం కింద మొదటి కేసు నమోదు

మర్రిపాలెం (విశాఖ): మూడు కొత్త చట్టాల కింద కం చరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మొట్ట మొదటి కేసు నమోదైంది. కంచరపాలెం ధర్మానగర్ ప్రాంతంలో నీలపు ఉమా శంకరరావు అనే వ్యక్తి తన ఇంటి దగ్గర పార్కు చేసి ఉన్న నాలుగు బైకులను గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టారని, దానిని ప్రత్యక్షం గా చూశానని వాంగ్మూలం ఇవ్వడంతో సెక్షన్ 253/2024 యు/ఎస్ 326(ఎఫ్) ఆఫ్ బీఎన్ఎస్ కిం ద విశాఖలో మొదటి కేసు నమోదు చేశారు. ఈ విష యమై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వారియర్స్, లయన్స్ సత్తా

- బెజవాడ టైగర్స్‌పై వైజాగ్ వారియర్స్ పంజా
- కోస్టల్‌రైడర్స్‌పై ఉత్తరాంధ్ర లయన్స్ విజయం


మెరుపులు మెరిపించిన సాయిరాహుల్


ఇన్నింగ్స్ ముగించి వెనుతిరుగుతున్న టైగర్స్

విశాఖ స్పోర్ట్స్ : ఏపీఎల్-3లో భాగంగా సోమవారం రెండు మ్యాచ్‌లు రసవత్తరంగా జరి గాయి. తొలి మ్యాచ్‌లో బెజవాడ టైగర్స్‌పై వైజాగ్ వారియర్స్ జట్టు, కోస్టల్‌రైడర్స్‌పై ఉత్తరాంధ్ర లయన్స్ జట్టు విజయం సాధించాయి. వైఎస్సార్ స్టేడియంలో సోమవారం జరిగిన తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచి వైజాగ్ వారియర్స్ బౌలింగ్ ఎంచుకుం ది. తొలుత బ్యాటింగ్ చేసిన బెజవాడ టైగర్స్ ఆరు వికెట్లకు 143 పరుగుల చేసింది. అనంతరం 144 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన వైజాగ్ వారియర్స్ జట్టు మరో ఐదు బంతులుండగానే విజయకేతనం ఎగురవేసింది. వారియర్స్ కెప్టెన్ కె.ఎస్.భరత్ కేవలం 23 బంతుల్లో మూడు ఫోర్లు, ఓ సిక్సర్ 46 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో గేమ్ చేంజర్‌గా భరత్ అవార్డు అందుకోగా, సూపర్ స్ట్రయికర్‌గా సాయిరాహుల్, ప్లేయర్ ఆఫ్ మ్యాచ్‌గా సుదర్శన్ నిలిచారు.

రైడర్స్‌కు మరో పరాజయం

ఫ్లడ్‌లైట్ల వెలుతురులో జరిగిన రెండో మ్యాచ్‌లో ఉత్తరాంధ్ర లయన్స్ తొమ్మిది వికెట్ల తేడాతో కోస్ట ల్‌రైడర్స్‌పై విజయం సాధించింది. గత సీజన్ టైటిల్ పోరులో తలపడ్డ కోస్టల్ రైడర్స్... ఈ సీజ న్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కోస్టల్ రైడర్స్ 131పరుగు లకే ఆలౌటైంది. ప్రతిగా ఉత్తరాంధ్ర లయన్స్ జట్టు కేవలం ఒకే వికెట్ కోల్పోయి 8.3 ఓవర్లలోనే విజయం సాధించింది. ఓపెనర్, వికెట్ కీపర్ తరుణ్ (50) 24 బంతుల్లోనే ఐదు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో అర్ధసెంచరీతో చెలరేగగా...తపస్వి (52)23 బంతుల్లోనే ఏడు ఫోర్లు మూడు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు.

క్లుప్తంగా

తగ్గిన టమాటా ధర

కశింకోట: మండలంలోని తాళ్లపాలెం వారపు సంతలో సోమవారం టమాటా ధర తగ్గి కాస్త ఊరట కలిగించింది. కిలోకి రూ.20 తగ్గింది. గత వారం కిలో రూ.80 ఉండగా, ఈ వారం రూ.60కి విక్రయాలు సాగాయి. ఇక ఉల్లి పాయ, బంగాళాదుంప రూ.40 వద్ద బెట్టు మీదే ఉంది. దొండకాయ మినహా మిగిలిన కూరగాయల ధరలు ప్రియంగానే ఉన్నాయి. దొండకాయ రూ.30, బెండకాయ, వంకాయ రూ.40, బీట్రూట్, క్యారెట్ రూ.50, బీర కాయ రూ.60, బరబాటి రూ.80, పచ్చిమిర్చి రూ.120, అల్లం రూ.220కు విక్రయాలు సాగాయి.

వారపు సంతలో షెడ్ల నిర్మాణం



తాళ్లపాలెం వారపు సంతలో దుకాణాల షెడ్లకు పునాదులు తవ్విన దృశ్యం

కశింకోట: మండలంలోని తాళ్లపాలెం వారపు సంతలో షెడ్ల నిర్మాణ పనులు ప్రారంభమ య్యాయి. ఈ మేరకు పునాదులు తీసి నిర్మాణ పనులు చేపడుతున్నారు. నాబార్డు నుంచి రూ.15 లక్షలు, పంచాయతీ నిధుల నుంచి రూ.3.50 లక్షలు కలిపి మొత్తం రూ.18.50 లక్షలతో గ్రామ స్వరాజ్య సంస్థ సహకారంతో వీటిని నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు వ్యాపారులు సొంతంగా తాటి ఆకులతో పాకలు వేసుకుని దుకాణాలు నిర్వహించే వారు. ఇవి గాలి, వాన సమయంలో దెబ్బతి నడంతో వ్యాపారులు నష్టపోయేవారు. ఈ నేపథ్యంలో వ్యాపారుల కోరిక మేరకు సుమారు 80 మందికి సరిపడేలా సామూహిక షెడ్ల నిర్మాణం చేపట్టారు. దీంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కొత్త చట్టాలను కేంద్రం వెనక్కి తీసుకోవాలి



నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

తుమ్మపాల: దేశంలో కొత్తగా అమల్లోకి వచ్చిన మూడు క్రిమినల్ చట్టాలని వ్యతిరే కిస్తూ న్యాయవాదులు జిల్లా కోర్టు వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎంజీవీఎన్ కుమార్ మాట్లాడుతూ కొత్త చట్టాలతో న్యాయవాదులే కాకుండా సామన్య ప్రజలు సైతం గందరగోళంలో పడుతున్నారని ఆక్షే పించారు. తక్షణమే ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టాల రద్దుకు తదుపరి కార్యాచ రణ ఈ నెల 8న జరిగే విశాఖపట్నం బార్ అసోసియేషన్ సమావేశంలో నిర్ణయించను న్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బంధం నూకదుర్గారావు, న్యాయ వాదులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎస్ఐ నర్సింగరావుకు సీఐగా పదోన్నతి



తుమ్మపాల: పట్టణంలో ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో ఉన్న సీహెచ్ నర్సింగ రావు సర్కిల్ ఇన్‌స్పెక్ట ర్‌గా పదోన్నతి పొంది నట్లు సోమవారం డీఐజీ విశాఖపట్నం రేంజ్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అం దాయి. విశాఖపట్నం రేంజ్ పరిధిలో ఎస్ఐ నుంచి సీఐగా పదోన్నత ప్యానల్‌లో నర్సిం గరావు పేరు రోస్టర్ పాయింట్‌లో ఉంది. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.రోహిణిపతి జూన్ 30న పదవీ విరమణ కారణంగా ప్రస్తుతం ఉన్న ఖాళీలో భర్తీ చేయనున్నారు. ఈ మేరకు ప్రస్తుతం విధుల్లో ఉన్న పోస్టు నుంచి రిలీవ్ చేయాల్సిందిగా జిల్లా ఎస్పీని కోరారు. 15 రోజుల్లో ప్రమోషన్ ఆర్డర్‌తో విధుల్లో చేరాలని పేర్కొన్నారు.

అనకాపల్లి సినిమాలు

మహారాజ	:రాజా
కల్కి2898 ఏడీ	:సత్యనారాయణ స్క్రీన్-1
కల్కి2898 ఏడీ	:సత్యనారాయణ స్క్రీన్-2
కల్కి2898 ఏడీ	:షిర్డిసాయి
కల్కి2898 ఏడీ	:పర్తిసాయి
కల్కి2898 ఏడీ	:వెంకటేశ్వర
ప్రభుత్వ జూనియర్ కళాశాల	:శ్రీసత్య
కల్కి2898 ఏడీ	:రామచంద్ర

పింఛన్ కష్టాలు పెంచెన్

ఒకటో తేదీ వచ్చిందంటే చాలు.. కడుపులో కాసిన్ని టీ నీళ్లు పడక ముందే వలంటీర్లు తలుపు కొట్టి మరీ పింఛన్లు ఇచ్చేవారు. వృద్ధులు, దివ్యాంగు లకు కనీస శ్రమ లేకుండా చేసేవారు. పింఛన్ కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన పనిలేకుండా, లబ్ధిదారుల గౌరవానికి భంగం కలగకుండా పింఛన్ల పంపిణీ జరిగేది. ఇదంతా గతం. ప్రభుత్వం మారింది. అనుకున్నట్లే పింఛన్ లబ్ధిదారుల కష్టాలు మొదలయ్యాయి. నియోజకవర్గం పరిధిలోని కొన్ని గ్రామాల్లో పింఛన్ ఎవరిస్తారో.. ఎక్కడిస్తారో తెలియక చాలా మంది ఇబ్బంది పడాల్సి వచ్చింది.

- ఇంటింటికీ పింఛన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం విఫలం
- సర్వర్ పనిచేయక చాలా చోట్ల లబ్ధిదారుల పడిగాపులు
- జాబితాలో పేరు లేదని కొందరికి పింఛన్ ఇవ్వని వైనం



పూసర్ల వీధిలో సర్వర్ పనిచేయక పింఛన్ కోసం లబ్ధిదారుల నిరీక్షణ



కశింకోటలోని గవరపేటలో పింఛన్ సొమ్ము కోసం నిరీక్షిస్తున్న మహిళలు

కశింకోట: మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పొందడానికి లబ్ధిదారులు సోమవారం అష్ట కష్టాలు పడాల్సి వచ్చింది. సర్వర్లు పని చేయక, పని చేసినా చాలా నెమ్మదిగా వివరాలు తీసుకోవ డంతో పింఛన్ సొమ్ము కోసం గంటల తరబడి నిరీ క్షించాల్సి వచ్చింది. దీంతో గత ప్రభుత్వంలో వలం టీర్లు తెల్లవారక ముందే ఇంటికి తెచ్చి ఇచ్చేవారని, ఇప్పుడు పింఛన్ ఎప్పుడు, ఎవరిస్తారో తెలియక సచివాలయ సిబ్బంది చుట్టూ తిరగాల్సి వస్తోందని పలువురు వాపోయారు. తమ ఇంటి పక్కనే పం పిణీ చేసే సిబ్బంది వచ్చినా వారి వద్దనున్న స్లిప్పుల జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో చాలా మంది కంగారు పడ్డారు. అసలు తమకు పింఛన్ వస్తుం దో? లేదో?నని ఒకింత భయానికి గురయ్యారు.

మధ్యాహ్నం వరకు సర్వర్ ఇక్కట్లు

మండలానికి వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, ఇతర పింఛన్లు కలిపి 10,484 ఉన్నాయి. వీటి పంపిణీ ఉదయమే చేపట్టారు. ఉదయం 8.30 వరకు సర్వర్లు పని చేయడంతో ఇంటింటికీ వెళ్లి అందిం చారు. అక్కడి నుంచి మధ్యాహ్నం వరకు సర్వర్లు పని చేయలేదు. అరకొరగా పనిచేసిన చోట కూడా ఫేషియల్ ముద్ర తీసుకోవడానికి చాలా సమయం పట్టేది. దీంతో కశింకోటతోపాటు మండల గ్రామాల్లో పింఛన్లు తీసుకోవడానికి లబ్ధిదారులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. గతంలో మాదిరిగా వలంటీర్ల ద్వారా లేదా బ్యాంకు ద్వారా పింఛన్ సొమ్ము చెల్లిస్తే ఇంత ఇబ్బంది ఉండేది కాదని పలువురు వాపోయారు. ఇప్పుడు పింఛన్ల సొమ్ము కోసం రోజంతా ఎదురు చూపులతో, కూలి పనికి వెళ్లే అవకాశం లేక రోజు కూలీ నష్టపోవాల్సి వచ్చిందని ఆక్షేపించారు.

అనకాపల్లి: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్ర మంలో భాగంగా అనకాపల్లి మండలంలో తొలి రోజు 90 శాతం మంది లబ్ధిదారులు పింఛన్ నగదు పంపిణీ జరిగినట్లు జోనల్ కమిషనర్ అయ్యప్ప యాదవ్, ఎంపీడీవో పీవీవీఎం మోహన్‌కుమార్‌లు తెలిపారు.

వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, డయాలసిస్ రోగులు తదితర లబ్ధిదారులకు ఇళ్ల వద్ద, సచివాలయ కార్యాలయాల వద్ద పంపిణీ చేసి నట్లు పేర్కొన్నారు. మిగిలిన వారికి మంగళవారం ఉదయం నగదు అందించనున్నట్లు తెలిపారు.

జాబితాలో పేరు లేదని..



మా ఇంటి పక్కనే సిబ్బంది పింఛన్ ఇచ్చినా జాబితాలో నా పేరు లేదని ఇవ్వలేదు. ఎవరి వద్ద ఉందో చెప్పలేదు. గతం లో పింఛన్ ఇచ్చిన సిబ్బందే ఇప్పుడు నా పేరు వారి జాబితాలో లేదన్నారు. ఇక పింఛన్ సొమ్ము ఇచ్చేందుకు ఎంత సమయం పడు తుందో తెలియక ఇబ్బంది పడుతున్నా.

–మదక ఈశ్వరమ్మ, పూసర్లవీధి

మిగులు పింఛన్ల పంపిణీ నేడు

మండలంలో మొదటి రోజు 96 శాతం మేర పింఛన్ల సొమ్ము పంపిణీ చేశాం. మిగిలిన పింఛన్ల సొమ్ము మం గళవారం అందజేస్తాం. ఉదయం సర్వర్ పని చేయక పింఛన్ల పంపిణీలో కాస్త జాప్యం జరిగింది. మధ్యాహ్నం సర్వర్ పని చేయడంతో రాత్రి వరకు పిం ఛన్లు అందించాం. సర్వర్ పని చేస్తే మధ్యాహ్ననికే పిం ఛన్ల పంపిణీ దాదాపు పూర్తి అయ్యేది.

– కె.శేషుబాబు, ఎంపీడీవో, కశింకోట

వర్షానికి చిత్తడిగా మారిన రోడ్లు



బురదమయంగా మారిన తాళ్లపాలెం మేకలు, గొర్రెల సంత నిర్వహించే ప్రాంతం, (ఇన్‌సెట్) కూరగాయల సంతలో దుకాణాల చుట్టూ చేరిన నీరు

కశింకోట: మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు మోస్తరుగా ముసు రును తలపించేలా వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రజలు రాక పోకలకు ఇబ్బంది పడ్డారు. కశింకోటలోని మేదర వీధి రోడ్డు, ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే రోడ్డులో, తాళ్లపాలెం సంత వద్ద నర్సీపట్నం వైపు వెళ్లే రోడ్డులో నీరు నిలిచిపోయింది. దీంతో సంతకు వచ్చిన ప్రజలు, వ్యాపారులు రాకపోకలకు, దుకా ణాల ఏర్పాటుకు అనువుగా లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కూరగాయల సంత నిర్వహించే లోతట్టు ప్రాంతంలో నీరు దుకాణాల చుట్టూ చేరి నిలిచిపోయింది. మేకలు, గొర్రెల సంత ప్రాంతం బురదమయంగా మారింది. అడుగు వేస్తే తీయలేని పరిస్థితిలో మేకలు, గొర్రెల విక్రయానికి వ్యాపా రులు, పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అక్కడి పోలవరం నిర్మిత కాలువలో నీరు చేరింది.

పెంచిన మేరకు పింఛన్ల పంపిణీ



పింఛన్ల సొమ్ము పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

కశింకోట: స్థానిక ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే కొణ తాల రామకృష్ణ సోమవారం పింఛన్ల పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించారు. పెంచిన మేరకు లబ్ధిదా రులకు పింఛన్ సొమ్ము అందించారు. తాళ్లపాలెం లో కూడా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పింఛన్ సొమ్మును రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి అందిస్తోందన్నారు. మూడు నెలల బకాయిలు రూ.3 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు చొప్పున అం దిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పింఛన్ మొత్తాన్ని పెంచి అం దిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, టీడీపీ నాయకులు కాయల మురళీధర్, వేగి గోపీకృష్ణ, మళ్ల లోవకృష్ణ, జనసేన, కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహనతోనే డయేరియా నియంత్రణ



తాళ్లపాలెంలో డయేరియా నియంత్రణపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది



డయేరియాపై అవగాహన కలిగిస్తున్న కశింకోట పీహెచ్‌సీ వైద్యాధికారి యశోద

కశింకోట: డయేరియా నియంత్రణలో ప్రజలు భాగ స్వాములు కావాలని తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యు.రమేష్ కోరారు. మం డలంలోని ఉగ్గినపాలెంలో డయేరియా నియంత్ర ణపై సోమవారం అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు డయేరియా రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డయేరియాను అరిక ట్టేందుకు కాచి వడబోసిన నీటిని త్రాగాలన్నారు. చేతుల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇంట్లో అందుబాటులో ఉన్న ద్రావణాలను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను కాచి వడబోసిన నీటిలో కలిపి వ్యాధిగ్ర స్తులతో తాగించాలన్నారు. వీలైనంత వేగంగా సమీ పంలోని వైద్యాధికారిని సంప్రదించి చికిత్స పొం దాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య బోధకుడు ఎం ఎస్‌వీ ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీ వి.లక్ష్మీప్రసన్న, ఆరోగ్య కార్యకర్త ఆర్‌వీవీ సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


కశింకోటలో..

కశింకోటలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి యశోద డయేరియా నిర్మూలనపై అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించా లన్నారు. ఆహారం తినే ముందు సబ్బుతో చేతుల్ని బాగా శుభ్రం చేసుకోవాలని సూచించారు. డయే రియా లక్షణాలు కనిపించినప్పుడు సమీపంలోని పీహెచ్‌సీని సంప్రదించాలన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారులు సత్యనారాయణ, సత్యవతి, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ కృషితో దివ్యాంగుల పింఛన్ పెంపు

కశింకోట: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవ స్థాపకుడు మంద కృష్ణ మాదిగ కృషి ఫలితంగానే దివ్యాంగులకు కేటగిరీ వారీగా పింఛన్లు పెరిగాయని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సం ఘం వ్యవస్థాపకుడు పాత్రుపల్లి వీరు యాదవ్ తెలిపారు. అనకాపల్లిలోని ఉడ్‌పేటలో వీరు యాదవ్ ఆధ్వర్యంలో సంఘం తరపున మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ కృషి, దివ్యాంగుల సంఘాల పోరాటాల ఫలితంగా సీఎం చంద్రబాబు పింఛన్ సొమ్మును మూడు కేటగిరీలుగా విభజించి, పెంచి దివ్యాంగులకు అందిస్తున్నారని తెలిపారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ కూడా పింఛన్ మొత్తాన్ని పెంచారని గుర్తు చేశారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం పరిష్కరిం చాలని కోరారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మొల్లి చంద్రశేఖర్, ప్రతినిధులు కరణం శివ, యలమర్తి రవి, కోరుకొండ నాగరాజు, ధూళి శివ, చెట్టుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్‌లో రక్తదాన శిబిరం



రోటరీ క్లబ్‌లో రక్తదానం చేస్తున్న దాతలు

తుమ్మపాల: ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేసినట్లేనని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మురళీకృష్ణ అన్నారు. పట్టణం లోని రోటరీ క్లబ్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరం లో 43 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు పేర్కొ న్నారు.

విజయనగరం క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వెం కటేశ్వరరావు ప్రోత్సాహంతో 2,425 యూనిట్ల సేక రణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 84 క్లబ్స్ రక్తదానం శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ రాజేష్ కుమార్, సెక్రెటరీ అనిల్, కోశాధికారి సత్యేంద్ర, ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



శివాలయంలో అన్నసమారాధన

కశింకోట: స్థానిక సర్వ మంగ ళాంబ సమేత త్రిపురాంతక స్వామి ఆలయంలో సోమ వారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వి.బాబ్జి, వి.కృష్ణల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన జరిపారు.

కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

- ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ జాతీయ నేత బీవీ రావు



గ్రామీణ తపాల ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ జాతీయ నేత బీవీ రావు

అనకాపల్లి: అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులకు గత ప్రభుత్వం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ ప్రతిపాదిం చిన సిఫార్సులను అమలుచేసి, ఉద్యోగుల్ని ఆదుకో వాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూని యన్ జాతీయ నేత బీవీ రావు ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. పట్టణంలోని కోడిగంటి గోవిందరావు భవన్‌లో సోమవారం యూనియన్ నూతన జిల్లా అధ్యక్షుడు ఎస్.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన డివిజన్ ద్వైవార్షిక సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. గ్రామీణ తపాలా ఉద్యోగులకు రూ.5 లక్షల గ్రాట్యుటీ, రూ.5 లక్షల వరకు కుటుంబ సభ్యులకు వైద్య బీమా, రూ.5 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలన్న కమిటీ సిఫార్సులపై ప్రభుత్వం తాత్సారం చేయడం దుర్మార్గమన్నారు. ఉద్యోగుల మాదిరే గ్రామీణ తపాల ఉద్యోగులకు వేతన సవరణ జరపాలని కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకో లేదని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా అత్యధిక సభ్యత్వం, గుర్తింపు పొందిన యూనియన్ అనేక పోరాటాలు నిర్వహిస్తూనే ఉంద న్నారు.

దాని ఫలితంగానే కొద్దిపాటైనా గ్రామీణ తపాలా ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందన్నారు. అంతకు ముందు జరిగిన యూనియన్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎస్.సతీష్‌కుమార్, కార్యదర్శిగా వి.దుర్గాప్రకాష్, కోశాధికారిగా పి.నూకరాజు దొర, ముగ్గురు ఉపాధ్యక్షులు, ఐదుగురు సహాయ కార్య దర్శులు, కోశాధికారి, సహాయ కోశాధికారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా గౌరవాధ్యక్షులు వైఎన్ భద్రం, మం డల అధ్యక్షులు శ్రీరామదాసు అబ్బులు. కార్యదర్శి, వి.దుర్గాప్రసాద్, యూనియన్ నాయకులు గంగరా జు, కోన లక్ష్మణ పాల్గొన్నారు.

4న నీట్ స్కామ్‌పై విద్యా సంస్థల బంద్

తుమ్మపాల: దేశంలో ఇటీవల జరిగిన నీట్ పరీక్షను రద్దు చేసి, అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌వో రాష్ట అధ్యక్షుడు భాస్కర్ పిలుపునిచ్చారు. నీట్ నిర్వహణలో భారీ స్కాం జరి గిందని, బీహార్‌లో పోలీసులు పట్టుకున్న కొంత మంది పేపర్‌ని రూ.30 లక్షలకు విక్రయించినట్లు సీబీఐ వద్ద అంగీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రపంచ యుద్ధాలనే ఆపగలిగే సత్తా ఉం దని చెప్పుకునే మోదీ 23 లక్షల మంది వైద్య విద్యార్థుల జీవితాలను ఆందోళనలోకి నెట్టిన నీట్ పరీక్ష స్కాంను ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. డిమాండ్ల సాధన కోసం జూలై 4న చేపడుతున్న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు విద్యా సంస్థలు, ప్రభుత్వం స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని కోరారు. కార్యక్ర మంలో జిల్లా నాయకులు బాబ్జీ, రమణ, కమిటీ సభ్యులు రాజేష్, శ్రీహరి పాల్గొన్నారు.

పాల సొసైటీ అధ్యక్షుడిగా త్రిమూర్తులు

సబ్బవరం: మండలంలోని సబ్బవరం శివారు గొర్లివానిపాలెం విశాఖ డెయిరీ పాల సొసైటీ నూతన అధ్యక్షుడిగా నెక్కల త్రిమూర్తులు సోమ వారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డెయిరీ సూపర్ వైజర్ సత్యనారాయణ అధ్యక్షతన పాలసొసైటీ వద్ద జరిగిన ఎన్నికల్లో పాల సొసైటీ సభ్యులంతా ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. వేతన కార్యదర్శి రొంగలి పైడన్న, సొసైటీ మాజీ అధ్యక్షుడు గొర్లి స్వామినా యుడు నూతన అధ్యక్షుడిని అభినందించారు.

న్యాయ సంహిత చట్టం రద్దు చేయాలని ఆందోళన



లంకెలపాలెంలో ఆందోళన చేస్తున్న ఆటో రిక్షా కార్మిక యూనియన్ నాయకులు

పరవాడ: భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. లంకెలపాలెం కూడలిలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో రిక్షా కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సం దర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టం లో పేర్కొన్న సెక్షన్ 106/(1), (2) డ్రైవర్లకు గుది బండగా మారిందన్నారు. యాక్సిడెంట్ కేసుల్లో డ్రైవర్లకు ఏడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించడానికి ఆస్కారం ఉన్న ఈ చట్టం అత్యంత ప్రమాదకరమైందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ చట్టాన్ని ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టకుండా డ్రైవర్లను బాధ్యులను చేయడం సరికాదన్నారు. చట్టాన్ని తక్ష ణమే రద్దు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆం దోళనకు దిగుతామని గనిశెట్టి హెచ్చరించారు. కార్యక్రమంలో లంకెలపాలెం ఆటో యూనియన్ నాయకులు ఎస్.గోవింద్, కె.అప్పారావు, ఎస్. ముసిలి, డి.మధు, వై.నాగేష్, ఎస్.సన్యాసిరావు, రాంబాబు పాల్గొన్నారు.

సీడీసీ చైర్మన్‌గా సూరిబాబు సేవలు మరువలేనివి

మునగపాక : సీడీసీ చైర్మన్‌గా సూరిబాబు ఎనలేని సేవలందించారని మాజీ ఎంపీపీ కొయిలాడ వెంకట్ అన్నారు. మునగపాకకు చెందిన సీడీసీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి సూరిబాబు వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సూరిబాబు చిత్రపటా నికి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ సీడీసీ చైర్మన్ పదవికే సూరి బాబు వన్నె తెచ్చారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దాడి ముసిలినాయుడు, రైతు సంఘ అధ్యక్షుడు ఆడారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అతిసార నివారణపై అవగాహన అవసరం

అచ్యుతాపురం : మండలంలోని పలు చోట్ల 'డయే రియా ఆపండి' కార్యక్రమాన్ని సోమవారం ప్రారం భించారు. ఈ మేరకు ర్యాలీలు, అవగాహన సద స్సులు నిర్వహించారు. హరిపాలెంలో వైద్యాధికారి కళ్యాణి ఆధ్వర్యంలో, ఆవసోమవరంలో వైద్యాధికారి వసంత కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు.

డయేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్ర త్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య బోధకులు రామలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకులు సునీత, ఉమా మహేశ్వరరావు, శోభ, నాగేశ్వరరావు, ముకేశ్, రమణ పాల్గొన్నారు.

భవిత కేంద్రానికి ఎస్‌బీఐ వితరణ



భవిత కేంద్రానికి కుర్చీలు,నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ శ్రీవల్లి

మునగపాక : దివ్యాంగ పిల్లలు కష్టపడి చదువుకోవాలని మునగపాక ఎస్‌బీఐ మేనేజర్ శ్రీ వల్లి కోరారు. ఎస్‌బీఐ స్థాపించి 69 సంవత్సరాలు పూర్తయిన సం దర్భంగా స్థానిక భవిత కేంద్రం పిల్లలకు అనువుగా ఉండేలా కుర్చీలు,నోట్ పుస్తకాలు,పెన్నులను ఆమె సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వల్లి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. చదువులో రాణించాలని ఆకాంక్షించారు. భవిత కేంద్రం ఉపాధ్యాయులు సుమతి, విజయేశ్వర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.